


# మగారణ్యంలో ఆడపక్షి

బోడంపాటి సాయిబాబు




**కన్య: (అనాఘ్రాత కుసుమం)**


సృష్టి తన సర్వశక్తుల్నీ, కాంతుల్నీ ప్రసరింప జేసి తన కులుకును, అలుకను, లాస్యాన్నీ, లాలిత్యాన్నీ చేర్చి, శోభనూ, క్షోభనూ ఆత్మనింపి ఒంపి ఒళ్ళంతా అలంకరించి తన మాయను, మర్మాన్నీ, మననూ వారిలో దాచుకుని—తనే ఆడదై రూపు దాల్చే అద్భుతం విన్నామన్నా జరిగింది. రేపూ మాపూ కొనసాగుతుంది. సీతలో. . . సుశీల్లో. . .సువర్చల్లో. . .సావిత్రిలో. . .జానకిలో శైలజలో.

శైలజ క్లాసులో అడుగుపెట్టింది. చింతపల్లి వంతలా ఉన్న క్లాసంతా నిశ్శబ్దమైపోయింది.

శైలజ నిన్నలా ఇవాళ ఉండదు. ఇవ్వాళ్టి రేపు రాదు. రేపులా ఎల్లుండి, ఎల్లుండిలా అవతలెల్లుండి కనిపించదు. రోజు కొక అలంకారంతో, రోజుకో రకం అందంతో కళకళలాడుతూ వచ్చే శైలజ కోసం ఒక్క క్లాసే కాదు. కాలేజీ మొత్తం మోహం వాచినట్టు ఎదురు చూస్తుంది. ఆ నిత్య మాతని దర్శనం కాని రోజు చాలా మందికి ఆ రోజు పాఠాలు అర్థం కావు. కొస్త సౌందర్యారాధకులైతే ఆ పూట అన్నం నీళ్ళు సహించవు. మెయిన్ గేట్ దగ్గర కాచుకునే బాచ్‌కి ఎవరయితే ముందుగా శైలజ బస్సెక్కటం చూసొచ్చి ఏ రకం మేకప్పుతో రాబోతూందో తెలియజేస్తారో వారి కా రోజు కాంటీన్‌లో పార్టీ. తిన్నన్ని సమోసాలు, తాగినంత టీ. ఏ రోజన్నా అసలు రాకపోతే ఆ రోజు తమ అభిమాన హీరో సినిమా అనివార్య కారణాలవల్ల రిలీజు వాయిదా పడితే ఎంత బాధో అంతకంటే ఎక్కువ బాధ పడి రేపన్నా చూస్తామో లేదోనని బెంగ పెట్టుకునే అభిమానుల సంఖ్యతో కాలేజీ ముప్పాతిక వంతు నిండి ఉంది.

ఈ రోజు మగ స్టూడెంట్ల కళ్ళ నిండా దాదాపు నగ్నంగా కనిపిస్తున్న శైలజ వీపు భాగం బ్యాక్‌లెస్ జాకెట్ రిబ్బనంత మేర మాత్రమే పట్టీలా శైలజ వీపును ఆక్రమించి దాచగలిగింది. ఆ రోజే విడుదలైన 'ఎ' సర్టిఫికెట్ మలయాళ సినిమా ప్రోగ్రాం కాన్సిల్ చేసుకున్నారు కొందరు. సంప్రదాయాలు, ఆచారాలు, బామ్మలు ఉన్న మనవరాళ్ళంతా పైటలు పీకదాకా కప్పుకుని, శైలజ పడగొట్టేసిన భారత స్త్రీ గౌరవాన్ని ఆ రోజుకి నిలబెట్టారు. అసూయ పడ్డవారు చెవులు కొరికేసుకోగా ముచ్చటపడ్డవారు ఆలోచనలోపడ్డారు. కుట్టిస్తే ఇంట్లో వూరు కుంటారో, లేదోనని.

వచ్చిన శైలజ వెళ్ళి తన ప్లేస్‌లో కూర్చొంది. క్లాసు మొదట్లో నించుని ఎవరో ఒకరిని పలుకరించి మాటల్లో దింపి, తను 'ఫూ' కొడుతూ, క్లాసంతా కొస కంటితో, చిరునవ్వుతో, ఎవరెంతెంత చొంగలు కార్చుకుంటున్నారో, ఎవరెన్నెన్ని మెలికలు తిరిగి పోతున్నారోనని బాయిస్ వైపు, ఎవరెలా కుళ్ళి పోతున్నారో, ఎవరెంత ఓర్వలేక ఏడ్చి చస్తున్నారోనని తోటి విద్యార్థినులవైపు గర్వంగా హుందాగా చూపులు సారిస్తూ నించుంటుంది. ఇంకాసే పా లావణ్య




ప్రదర్శన కొనసాగితే కళాతృష్ణకు తట్టుకోలేని లూజు గుండె కుర్రాళ్ళు స్పృహ తప్పే సమయానికి లెక్చరర్ రాక అంతో ఇంతో సామాజిక స్పృహ కలిగించడంతో గండం గడిచి గట్టెక్కుతుంది.

కాలేజీ ముగిశాక శైలజను మెయిన్ గేట్ వరకూ సాగనంపి మంచి గూర్ఖాల్లా నిలబడిపోయే వాళ్ళు, అక్కడితో ఆగక బస్ వచ్చేంతదాకా స్టాండులో జేబు దొంగల్లా తచ్చాడేవాళ్ళు, ఇంకా వదల్లేక పెంపుడు కుక్కల్లా పడి బస్సులో కూడా ఫాలో చేసి ఇంటి మలుపుదాకా దిగబెడితేగాని తృప్తి పడని మంచి జమాను లక్షణాలున్నవాళ్ళు—వీళ్ళంతా, శైలజ కడగంటి చూపుకోసం, మొలకంత చిరునవ్వు కోసం, వెంపర్లాడి ప్రేమించామనుకుని, ప్రేమించ బడాలనుకొని గొప్పగా వేషాలు వేసుకుని క్లాసు రూంలోనో, లైబ్రరీ గదిలోనో, కాంటీన్ దగ్గరో బస్సులోనో, నడిరోడ్డుమీదో, సినిమా హాళ్ళలోనో, ఎక్కడో ఒక దగ్గర ఎప్పుడో ఒకసారి తీవ్రమైన ప్రయత్నాలుచేసి ఘోరంగా భంగపడ్డవాళ్ళే. అయితే ఎవరూ ఎప్పుడూ అవమానంగా భావించుకోలేదు. దురదృష్టవంతులుగా సరిపెట్టుకున్నారేగాని. పైగా, ఛీ కొట్టి చీదరించుకోవటం, చమ్రు వెధవలుగా జమకట్టి ఎంత హేళన చేసినా అది ఆమె అందానికి తగ్గ పనులైనట్టు, చీడ పురుగుల్లా విదిలించుకో బడటం తమ జన్మ హక్కయినట్టు ఆత్మసాక్షిగా ఒప్పేసుకున్నారు. ఇంకా ఆశ చావకవారి ప్రగాఢమైన ప్రేమతో నింపిన హృదయాలను ఏ క్షణాన అడిగినా ఇచ్చేసేందుకు సిద్ధంగా చేతులలోనూ, జేబులలోనూ పెట్టుకుని అడుగు దూరాన్నించి కంట పడేలా వెంట పడుతూ శైలజ చుట్టూ తిరుగుతూ నిర్భాగుల్లా అలమటిస్తున్నారు. ఏదో ఒక రోజు తనని అనుగ్రహించకపోతుందా? మిగతా వాళ్ళు కుళ్ళి కుళ్ళి చావరా? అని ఎవరికి వారే వారివారి శక్తివంచన లేకుండా వీలైనప్పుడల్లా పగలని, రాత్రని భావించుకోకుండా కలలు కంటూ కాచుకుని ఉన్నారు.

శైలజ ఇంటి గడప దాటిందంటే బయట ఏదో ఒక గొడవ పెట్టుకోకుండా తిరిగి రావడం చాలా అరుదు. రోడ్డుమీద వెంట పడ్డారనో, బస్‌లో కాలుకు కాలు తగిలించారనో, కండక్టర్ చెయ్యి తాకడనో— ఏదోవిధంగా నిత్యం ఘర్షణ ఉండవలసిందే. "చూడు చూడు వాడెలా వళ్ళికిలిస్తున్నాడో కోతిలా" అనో, "అటు చూశావా ఆ చింపాంజిని ఎలా చూస్తున్నాడో చూడు రాస్కెల్" అనో మోచేతితో పొడిచి చూపిస్తుంటుంది స్నేహితురాళ్ళకు. అందులో "మిమ్మల్ని చూడకుండా నన్నే చూస్తున్నారు సుమా!" అని సూచన చేస్తుంది. ఆమె మాటల నిండా, చేతలనిండా అందాలనన్న గర్వం తొడికిసలాడుతూ ఉంటుంది.

ఒకసారి సిటీబస్‌లో నల్ల కళ్ళద్దాల యువకుడు ఒకడిని చూపించి—నవ్వుతున్నాడని, సైగలు చేస్తున్నాడని గొడవ పెట్టేసరికి. ఒక అందమైన ఆడపిల్లను, అబలను అల్లరి చేసి పవిత్ర భారత దేశ ప్రతిష్ఠ పాడు చేసిన భ్రష్టుడెవరన్నట్టు లేచారు కొందరు వీరులు. ఒక అందమైన ఆడపిల్ల ముందు తమతమ వీరత్వాన్ని శూరత్వాన్ని ప్రదర్శించుకునే భాగ్యం దొరికిందన్న ఉత్సాహంతో బస్సు ఆపించి అతగాడిని చితక బాదేశారు. చివరకు పోలీసులు రంగంలో దిగాక అతడు గుడ్డివాడని తేలింది!

సాయంత్రం ఇల్లు చేరేసరికి శైలజ తల్లి రమణి వీధి గుమ్మంలో నుంచుని ఎవరో ఒకరితో పిచ్చాపాటి మాట్లాడుతూ ఉంటుంది. "హాయ్ మమ్మీ" అంటూ బుక్సు, బాక్సు ఆవిడ చేతుల్లో పడేసి ఏదో డ్యూయెట్ కూని రాగం తీసుకుంటూ వంట గదికి గంతేస్తుంది. తల్లి వెనకే వెళ్ళి టిఫినూ, టీ ఇచ్చి మళ్ళీ వీధి గడపలోకొచ్చి నుంచుంటుంది. ఆవిడకు సాయంత్రమైతే ముస్తాబై వీధిలో నుంచుని ఇరుగూపొరుగూతో ముచ్చటించకపోతే తోచదు. ఎవరన్నా "రమణిగారూ" అంటే పలుకుతుంది. "రమణమ్మగారూ" అన్నారంటే విసుగ్గా మొహం తిప్పేసుకుంటుంది. మీరు చాలా బావుంటారని అంటే ముసిముసిగా, నవ్వి చెయ్యి తీసుకుంటుంది స్నేహంగా. "మీవారి కంటే మీరే అందంగా ఉంటారు. మీ వారికి మీరు రెండో భార్యేమో? శైలజ మీ చెల్లెలేమో అనుకున్నాను సుమండీ మొదట్లో" అని అన్నారా— వాళ్ళని తిన్నగా వంట గదికి లాక్కెళ్ళి పీట వేసి కూర్చోపెట్టి వద్దన్నా టిఫినూ— కాఫీ ఇచ్చి "ఇప్పుడేం చూశారు. పెళ్ళిగాక ముందింకా అందంగా ఉండేదాన్నండి. మా నాన్న ఒప్పుకోలేదుగాని లేకపోతే మా మామయ్య సినిమాల్లో చేర్పిస్తాననేవాడు. అదృష్టం ఉండద్దటండీ? ఎంత అందం ఉండేం లాభం సంసారంలో పడ్డాక. . .కనక తప్పుతుందా. .. అంట్లు తోమక తప్పుతుందా? అని సినిమాల్లో తప్ప సంసారాలకు అందం అట్టే ఉపయోగపడదని చింతిస్తుంటుంది.

సాయంత్రం టీ త్రాగాక మళ్ళీ స్నానం చేసి మళ్ళీ కొత్తగా ముస్తాబై ఏ ఫ్రెండింటికో, కొత్తరకాలేమైనా వచ్చాయేమోనని ఫాన్సీ షాపుకో బయలుదేరుతుంది శైలజ. ఏ స్నేహితురాలన్నా తగిలి పిక్చర్‌కు రమ్మంటే వాళ్ళతో వెళ్ళి ఏ పదింటికో ఇల్లు చేరుకుంటుంది. అదే సమయానికి శైలజ తండ్రి ఇద్దరు ముగ్గురు పార్ట్‌నర్స్‌తో దిగుతాడు. ఇక సందడి మొదలవుతుంది. మత్తు పానీయాల ఘాటు వాసనతో మాంసం వేపుళ్ళ ... ఘుమలతో, కేరింతలతో, కేకలతో, నవ్వులతో రాత్రి రెండింటిదాకా డాబా మీద పార్టీ జరుగుతంది. అప్పటిదాకా శైలజ తన గదిలో ఏదో నవలో, సీరియలున్న వీక్లీలో చదువుతూ పడుకుంటుంది. క్లాస్ పుస్తకాలు చదివినట్టే కనిపించదు కానీ, ఎప్పుడూ ఏ క్లాసూ తప్పి ఎరుగదు. చిన్నప్పటినుంచీ మంచి మార్కులతోనే పాసవుతుంది.

● ● ● ●

బస్సింతకూ రాక చికాకు పడి నుంచున్న వేళ శైలజ పక్కకొచ్చి ఆగిం దొక స్కూటరు. సుబ్బారావు చిరునవ్వుతో "హలో" అన్నాడు. "హలో" అంది శైలజ. సుబ్బారావు ఇంజనీరు గారబ్బాయి. ఇంజనీరింగ్ స్టూడెంట్. నెల్లూరు నుంచి బదిలీ మీద వచ్చి శైలజవాళ్ళ పక్క మేడలో చేరారు మూడునెలల క్రితం.

"ఇంటికేగా వచ్చేది. రండి వెళ్దాం. ఈ బస్సుల్ని నమ్మితే సగం జీవితం ఇక్కడే గడిచి పోవటం ఖాయం." నీలిరంగు కళ్ళద్దాలు సవరించు కుంటూ అన్నాడు.

ఎక్కువసేపు సందేహించకుండా ఎక్కి కూర్చుంది. శైలజకు సుబ్బారావుని చూసినప్పుడల్లా ప్రవీణ్, కళ్యాణ్, బసంత్, వసంత్, ప్రశాంత్‌లు గుర్తొస్తారు. వీళ్ళంతా ప్రముఖ రచయిత్రుల నవలా నాయకులు.

ఆరడుగుల మూడంగుళాల పొడవు. విశ్రాంతిని తలపింపజేసే విశాలమైన ఛాతీ! నల్లని ఉంగరాల జుట్టు (ఎప్పుడూ నొసటిమీద పడేది) పట్టుదలను సూచించే కొనదేలిన ముక్కు, చూడగానే చుర్రు మనిపించే చురుకైన కళ్ళు, చక్కని, నున్నని వీలి రంగు స్ఫురింపజేస్తూ చిన్న గడ్డం. ఇంకా వర్చటి, నున్నని చెంపలు, మగటిమి సూచించే

బలమైన కెంపువర్ణం పెదవులు మొదలైన వరంజామా అంతాకాక పోయినా కొంత చూసింది సుబ్బారావులో శైలజ. పేరు విషయంలో మాత్రం అమితంగా బాధ పడింది. సుబ్బారావు కా పేరు పెట్టిన పెద్దల్ని నాగరికత తెలియని బ్రూట్సని కసిగా తిట్టుకుంది.

ఇలా సుబ్బారావు వెనుక కూర్చుని స్కూటర్ ప్రయాణం చేస్తుంటే 'పూలే మనసులు' నవలలో నాయికా నాయకుల ప్రణయ ఘట్టం గుర్తొచ్చి వూహల్లో తేలిపోతూ సుబ్బారావు నడుమును చేతితో మరింత బిగించుకుంటూ కూర్చుంది శైలజ.

మరునాడు బస్సూ, సుబ్బారావు స్కూటరూ ఒకేసా రొచ్చాయి. శైలజ స్కూటరే ఎక్కింది. ఆ మరునాడు బస్సొచ్చి వెళ్ళిపోయాక స్కూటరొచ్చి శైలజను ఎక్కించుకెళ్ళింది. ఆపై మరునాటి నుండి బస్సెక్కటం పూర్తిగా మరిచిపోయింది శైలజ.

శైలజ ఇంటికి కాస్త దూరంలో స్కూట రెక్కించుకుని కాలేజీ దగ్గర డ్రాప్ చేసి మళ్ళీ మధ్యాహ్నం తిరిగొచ్చేస్తాడు సుబ్బారావు. ఎన్ని ఇంపార్టెంట్ క్లాసులున్నా ఎగ్గొట్టేస్తుంది శైలజ. ఇద్దరూ కలిసి ఏ మ్యాట్నీకో, పార్క్కో, పెద్ద హోటల్లో ఫామిలీ గదుల్లోకో, మనుషులుండని వూరి చివరికో చేరుకుంటారు. గంటలు క్షణాల్లా గడచిపోతాయి. హైక్లాస్ జీవితం, ఫస్ట్ క్లాస్ కోరికలతో పట్టపగ్గాల్లేని పరుగందుకుంది. తాతగారి వారసత్వం తెచ్చిపెట్టిన తరగని ధనాన్ని పుష్కలంగా ఎడం చేతితో విరజిమ్ముతున్నాడు సుబ్బారావు. తల్లిదండ్రు లిచ్చిన అమితమైన స్వేచ్ఛను విచ్చలవిడిగా ఖర్చు చేస్తూంది శైలజ.

ఒక ఆదివారం కాలేజి ఎక్స్‌కర్షన్ పేరుతో నాగార్జునసాగర్ వెళ్ళారు శైలజా, సుబ్బారావు. ఆ రోజు అక్కడే ప్రాజెక్ట్ రెస్ట్ హవుస్ రూములో గడిపారు. జాజ సంగీతం వింటూ, సుబ్బారావుకి విస్కీ సర్వ్ చేస్తూ గొప్ప అభిరుచులు, అలవాట్లు ఉన్నందుకు సుబ్బారావుని అభినందిస్తూ, అతను వేస్తున్న చలోక్తులకు కిలకిలా నవ్వుతూ అతని ఒడిలో మైమరచి పోయింది శైలజ.

సుబ్బారావు చొరవ తీసుకుంటున్నప్పుడు వారించలేదు. అదేమిటో తెలుసుకోవాలని కోరిక! ఇష్టపడ్డవాడు తెలియజెప్పుతున్నప్పుడు ఇంకెందుకు అభ్యంతరం?

కొత్త అనుభవా లిస్తున్న ఆ పరాయి చోటు, ఒళ్ళు తేలిపోతూ క్షణం క్షణం అద్భుతమనిపిస్తున్న ఆ అర్ధరాత్రి సమయం. తన అందాల నవలా నాయకుడు సుబ్బారావు రుచి చూపిస్తున్న అందమైన అనుభవం. ఇందులో నిన్నా మొన్నా ప్రసక్తి లేదు. రేపుమాపుకు చోటు లేదు. తప్పొప్పుల విచక్షణకు తావు లేదు.

అంతా ఈ రోజే, ఇప్పుడే! ఈ నిముషం. ఈ క్షణం. నిజం! శాశ్వతం!

అంతకుమించిన ఆలోచన తలెత్తే అవసరం శైలజకు రాలేదు.




అంత తీరికా సుబ్బారావుకూ లేదు.

## కుమారి (పెళ్ళి కావలసినది)

శైలజ టైపు ఇన్‌స్టిట్యూట్‌లో అడుగు పెట్టింది. టకటక జోరులో సందడిగా ఉన్న హాలు టిక్కు టిక్కుమంటూ లయ తప్పింది.

ఎప్పుడూ ఎవరితోనూ పెదవి కదపని గంభీర మైన శైలజంటే ఇన్‌స్టిట్యూట్‌కు ఒక గొప్ప ఎట్రాక్షన్. మౌనంగా కనుబొమల కదలికతో భావాల్ని సూచిస్తూ పదునైన చూపుతో తగు మాత్రం అలంకరణతో నిరాడంబంగా ఆభరణాలు త్యజించిన రాకుమార్తెలా అనిపిస్తుంది టైపు నేర్చుకుంటున్న మగ స్టూడెంట్ల కళ్ళకి. నడిచినా, నిలుచున్నా, కూర్చుని కీ బోర్డుపై సన్నటి పొడవాటి వేళ్ళు కదిలిస్తూ టైపు చేస్తున్నా చిత్రమైన దర్పం ఆజన్మవరంగా వచ్చిన రాజసం ఉట్టిపడు తుంటాయ్. శైలజను గమనించేవాళ్ళు ఏరోజుకారోజు థ్రిల్ ఫీలవుతారు.

శైలజ వచ్చే అవర్‌లోకి మారేందుకు, కొత్తగా చేరేటందుకు ఉబలాటపడి తెగ ప్రయత్నాలు చేసి, వీలుపడక నిరాశ పడి, కనీసం శైలజ వచ్చేపోయేప్పు డైనా చూడొచ్చని కిళ్ళీ కొట్టు ముందు, సైకిల్ షాపుల దగ్గరా బీఠ్వేసేవాళ్ళు లేకపోలేదు.

శైలజ ఇంటికెళ్ళేప్పుడు వెంటపడి ఈల వేసేవాళ్ళు, "ఖసిగా ఉంది ఖసిఖసిగా ఉంది" అంటూ పాటలు పాడేవాళ్ళు, వెనక నుంచి వచ్చి భుజాన్ని ఢీ కొట్టి వేగంగా సైకిళ్ళ మీద పారిపోయేవాళ్ళు, బస్సులో ఆనుకుని నుంచుని, కాలి వేలు తగిలిన, చేతి గోరు తగిలినా జన్మ ధన్య మైనంతగా పరవశించిపోయేవాళ్ళు, రద్దీ రోడ్ల మీద హఠాత్తుగా ఎదురొచ్చి గుద్దుకుని, గొప్ప ఘనకార్యం చేసినట్లు రొమ్ములు విరుచుకునేవాళ్ళు, ఎటుచూసినా ద్వందార్థంగా పెదాలు తడుపుకునే వాళ్ళు, కళ్ళు విలేసి విర్మోహమాటంగా గుచ్చి గుచ్చి చూసి సిగ్గు మరిచిపోయినవాళ్ళు. చేతులూపి



సైగలు చేసేవాళ్ళు, దొంగ చూపులవాళ్ళు, వంకర నవ్వులవాళ్ళు. మూర్ఖ రోగులల్లా మెలికలు తిరిగి పోయేవాళ్ళు. . .వీళ్లే శైలజకు ఇప్పటివరకు తెలిసిన మగ ప్రపంచం. వీరుగాక అనుభవ పూర్వకంగా సుబ్బారావునీ, రామారావునీ చూసింది.

సాగర్లో సుబ్బారావుతో గడిపాక ప్రేమ పెచ్చు పెరిగి రమ్మన్నచోటుకల్లా వెళ్ళింది. వీలైనప్పుడల్లా హోటల్ గదుల్లో గడిపేవారు. మూడు నెలలు మూడు క్షణాల్లా కరిగిపోయాయి.

ఒక మధ్యాహ్నం లాడ్జి గదిలో కలిసి, వెళ్ళిపోయే ముందు సుబ్బారావు తన పెళ్ళి శుభలేఖ చూపిం చాడు. హఠాత్తుగా అప్పుడు గుర్తొచ్చింది శైలజకి పెళ్ళి విషయం.

"నాకు నిన్నే చేసుకుందామనుందిగానీ. . . ఏం చెయ్యనూ? మా డాడీ ముందుగానే నా చిన్నప్పుడే మాటిచ్చేశారంట. . .అయినా మనం ప్రేమికులం. వెధవ సంసారాల్లో పడితే ఏముంది? పిల్లాజెల్లా బాదరా బందీ—సుఖమేముంటుంది? అందుకే మనం ఇలాగే ఉండిపోదాం హాయిగా! ఏమంటావ్?"

శైలజకు పౌరుషం పొంగి వచ్చింది. "షటప్. నేనేం నిన్ను పెళ్ళాడమని ప్రాధేయపడలేదు. నీలాంటి స్టుపిడ్‌ని పెళ్ళాడవలసిన ఖర్మేం పట్టలేదు నాకు"—అనేసి విసవిసా వచ్చేసింది శైలజ.

ఆ నెలలోనే రెండు లక్షల కట్నంతో గొప్పగొప్ప లాంఛనాలతో వైభవోపేతంగా పెళ్ళి జరిగి, పేరు పడ్డ పెద్ద కంట్రాక్టరుకి అల్లుడయ్యాడు సుబ్బారావు.


ఎంత ఈజీగా తీసుకుందామనుకున్నా ఒకటి రెండు నెలలు ఏం తోచక కాలం ఆగినట్లయి కొంచెం బోర్ అనిపించింది. కానీ మళ్ళీ త్వరలోనే కోలుకుని రొటీన్లో పడిపోయింది శైలజ. ఆర్నెల్లు గడిచేసరికి సుబ్బారావుని పూర్తిగా మరిచిపోయింది.

క్రమేపీ చదువుమీద శ్రద్ధ సన్నగిల్లింది. కాలేజీ మానేసింది. ఇంట్లో పూసుపోక వచ్చిన సిన్మాకల్లా వెళ్ళేది. చూసిన పుస్తకాలన్నీ చదివేది. ఆ మూలంగానే రామారావు చేరువయ్యాడు శైలజకి.

శైలజ తండ్రితో కొత్తగా వ్యాపారంలో వాటా కలిశాడు. రామారావు మనిషి లావుగా, పొట్టిగా ఉంటాడు. చామనఛాయ మొహం. కళగా ఉంటుంది. ఎప్పుడూ తెల్లని బట్టల్లో పువ్వులా తాజాగా కనిపిస్తాడు. తాంబూలంతో పండిన ఎర్రటి పెదవులతో, నవ్వుతూ కలివిడిగా మాట్లాడు తుంటాడు. ఏ వేళప్పుడైనా అతని వేళ్ళ మధ్య సిగరెట్ పొగలు గక్కుతూ కాలుతుంటుంది.

ఒకసారి వ్యాపారంలో అనుకున్నదానికంటే ఎక్కువ లాభాలు రావటంతో శైలజవాళ్ళ డాబా మీద ఆ రాత్రి పార్టీ మామూలుకంటే కాస్త భారీగా జరిగి మోతాదు మించిన రామారావు లేచి నిలబడే స్థితి దాటిపోయాడు.

ఆ రాత్రి అక్కడే ఉండిపోవటంతో తెల్లారి శైలజ తండ్రి తన పార్ట్‌నర్‌కు మర్యాదలతోపాటు ఇంట్లో వాళ్ళని కూడా పరిచయం చేశాడు. అప్పుడు చూశాడు శైలజని రామారావు.






ఆ సాయంత్రానికే బుట్టెడు ద్రాక్ష, బత్తాయి పళ్ళతో ప్రత్యక్షమయ్యాడు—"కొన్నవి కాదు మన తోటలోవే" అంటూ. శైలజ తల్లిని చూస్తూ "మీరు రమణిగారో, శైలజగారో కన్‌ఫ్యూజగా ఉందండి" అన్నాడు రామారావు. ఆవిడ వెంటనే సిగ్గుపడిపోయి గబగబా కాఫీ కలిపిచ్చింది. దాంతో రోజూ హాజరవటం మొదలుపెట్టాడు రామారావు. ఎక్కడెక్కడో గాలించి శైలజ అడిగిన పుస్తకాలు సంపాయించుకు రావటం. కొత్త సినిమా వచ్చిన రోజే మార్నింగ్ షోకి తన పలుకుబడి ఉపయోగించి టిక్కట్లు పట్టుకురావటం, పూరంతా కారెక్కించుకు తిప్పటం, డాబా మీద శైలజను కూర్చోబెట్టి గంటలతరబడి నవ్వు రానివి అర్థం కానివి డోకులొచ్చే జోకులేయటం. అనవసరంగా ఏదో పని కల్పించుకుని చెయ్యి పట్టుకుని శైలజ కళ్ళల్లోకి చూడటం, మధ్య మధ్య శైలజ తల్లి వస్తే ఆవిడని పొగిడి, ఒప్పుకుంటే హీరోయిన్‌గా పిక్చర్ తీస్తానని గంట కోసారన్నా ప్రమాణం చెయ్యటం—ఆవిడ వెంటనే సిగ్గుపడి కాఫీ కలప టానికి వంట గదిలో కెళ్ళిపోవటం—అలా నెల తిరగకముందే ఇంట్లో మనిషయిపోయాడు రామారావు.

శైలజ బర్త్‌డేకి రవ్వల సెట్ ప్రజెంట్ తెచ్చే వరికి మొదట ఆశ్చర్యపోయి తరవాత మోహమాటంగా తీసుకుంది. ఆ రోజు నుంచే శైలజ రామారావు ఆస్తిపాస్తుల విషయమై ఆలోచనలో పడింది.

రామారావు ఒకసారి రాత్రి పార్టీ మధ్యలో లేచిపోయి ఇంటికెళ్ళిపోతానని, కిందికొచ్చి శైలజ గదిలో జొరబడ్డాడు. శైలజ పడుకుని పుస్తకం చదువుకుంటూంది. "శైలా. . .శైలా డియర్ అన్నాడు చిన్న గొంతుపెట్టి మత్తుగా. శైలజ ఉలిక్కిపడి కూర్చుంది. గది తలుపులేయటం, లైట్ స్విచ్ తీసేయటం చూస్తూనే ఉంది. చీకటిలో కప్పబడిపోయిన తన మీదకు రామారావు ఒరగటమూ తెలుస్తూనే ఉంది. అయినా నోరు పెగల్లేదు. పూహించిందే జరుగుతూంది. ఇంతకుముందు జరిగిందే మళ్ళీ జరుగుతూంది. సుబ్బారావు గుర్తొచ్చాడు. కోపంతో, రోషంతో రామారావుని పక్కకు నెట్టేసింది.

మళ్ళా మీదకు ఎగబాకుతూ "డియర్ ప్లీజ్ ... సైలా ... డార్లింగ్ ... నువ్వు కాదంటే నాకు ఆత్మహత్యే గతి. నేను చచ్చిపోతాను. మై డియర్. ఐ లవ్ యూ కనికరించు... ప్లీజ్" అంటూ పూపిరి బుసకొడుతూ ఆక్రమించుకుంటున్నాడు రామారావు.

"వద్దు." తోసేశా ననుకుంది. కానీ తోయనే లేదు 'కాదు!' అరిచాననుకుంది. కానీ అరవనేలేదు—అప్పటికే నరాల్లో తిమ్మిరి ఎక్కుతోంది. ఒళ్ళంతా వేడి ఆవిరులు పరచుకుంటున్నాయ్.

"వద్దు", "కాదు" ల మధ్య సైలజ ఆగిపోయింది.

ఒక అర్ధరాత్రి వేళ సైలజ గదిలోంచి రామారావు రావటం, దొడ్డి గోడ దూకి వెళ్ళిపోవటం సైలజ తల్లి కంటపడింది.

ఆ సాయంత్రం డాబా మీద సైలజతో రామారావు కబుర్లు చెప్తున్నప్పుడు కాఫీలు పట్టుకొచ్చి మాటల్లో మాటగా—"ఎన్నాళ్ళింకా బ్రహ్మచారిగా ఉంటావయ్యా. మా ‌లజను చేసుకోరాదూ" అనడిగింది రమణి.

పెద్ద జోకేసినట్టు పడి పడి నవ్వి—"నేను బ్రహ్మచారి నేంటండి నా బొంద పెళ్ళయ్యి ఏడేళ్ళు. ముగ్గురు పిల్లలు కూడాను" అని మళ్ళీ నవ్వ నారంభించాడు. 'విన్నావా' అన్నట్టు కూతురి వంక చూసి రమణి వెళ్ళిపోయింది.

ఆశ్చర్యంతో మతి పోయినట్టు చూస్తూ—"నిజమా? నీకు పెళ్ళయ్యిందా? నాతో చెప్పలేదే?"

"నువ్వడగలేదుగా?" ఇంకా నవ్వుతూనే అన్నాడు.

"స్టుపిడ్ ... మరి నాతో ...?"

"దీనికీ, పెళ్ళికి సంబంధం ఏమిటి? సుబ్బారావు లాగే నేనూ."

"షటప్ అండ్ గెట్‌అవుట్ ... ఐ సే యూ ఫస్ట్ గెట్ అవుట్." అసహ్యంతో పెద్దగా అరిచింది శైలజ.

రామారావు నెమ్మదిగా అడుగులేసుకుంటూ, అదే నవ్వు కంటిన్యూ చేసుకుంటూ, వెళ్ళిపోయాడు.

## వర్జితః(లోకం దృష్టిలో పెళ్ళీడు దాటిపోయినా పెళ్ళి అవ్వని పడతి)

"మిమ్మల్ని బాస్ రమ్మంటున్నారు" వచ్చిచెప్పాడు ప్యూను.

టైపు చెయ్యడం ఆపి బాస్ ఎ. సి. గదిలోకి వెళ్ళింది సైలజ.

"కమిన్ మిస్ సైలజ ప్లీజ్ టేక్ యువర్ సీట్. ఆ విషయం ఏమాలోచించావ్?"

"ఇంకా ఏ మాలోచించలేదు, సార్."

"ఒకే. తొందర లేదు. సాయంత్రం వరకూ టైముంది. బాగా ఆలోచించు"

స్ప్రింగ్ చెయిర్ దిగొచ్చాడు. "ఇష్టమైతే రాత్రి కింటికొచ్చెయ్ ... ఎవ్వర్లేర్లు. పూరు పంపించేశాను నీకోసం" సైలజ భుజాల మీద చేతులేసి పెద్ద బొజ్జ కదిలిపోతూ ఆగాగి నవ్వాడు అరవైకి దగ్గర పడ్డ బాస్.

ఆరేడేళ్ళనించీ సైలజ అనేక రకాల ఉద్యోగాలు చేసి విసిగిపోయింది. ఎనిమిది నెలలుగా ఈ ప్రైవేట్ కంపెనీలో టైపిస్ట్‌గా చేస్తోంది. కొత్తగా వచ్చిన బాస్ మూన్నెల్లుగా కాల్చుకుతిన్నాడు—టైప్ బాగో లేదని, తెగ తప్పులు వస్తున్నాయని, వర్క్ పెండింగ్ పెడుతుందని వేధించి ఉద్యోగం పీకిపారేస్తానని, పూరవతల కొండల్లో వర్క్‌షాప్‌కి ట్రాన్స్‌ఫర్ చేసేస్తానని బెదిరించి, భయపెట్టి, వారం క్రితం ఫైలు అందుకుంటూ చెయ్యి పట్టుకున్నాడు. "నువ్ 'పూ' అను—ఇక్కడే జాబ్ పర్మినెంట్ చేస్తాను. రెన్నెల్లలో ప్రమోషన్ కూడా ఏర్పాటు చూస్తాను" అన్నాడు నోరు లొట్టలేసుకుంటూ. ఆలోచిస్తా నంటూ తప్పించుకొస్తోంది సైలజ.

సైలజ తల్లి రామారావు వ్యవహారం భర్తతో చెప్పగా అతను రామారావుతో గొడవపడి, వ్యాపార సంబంధాలు అర్ధాంతరాన తెంచుకోవటం వల్ల లక్షకు పైగా నష్టపడ్డాడు. కళ్ళు తెరచి కూతురికి అనేక పెళ్ళి సంబంధాలు తీసుకొచ్చాడు. తొందరగా పెళ్ళి చేసేయాలని వేగిరి పడ్డారు కానీ, ఒక్కటీ కుదర లేదు. సైలజను చూసెళ్ళి 'మీ అమ్మాయిని గురించి చాలా విన్నాం. మీరు మరోలా భావించక మరో సంబంధం చూసుకోవలసిం దిగా ఉత్తరాలు రాసే వాళ్ళు. అసలు ఏ విషయం చెప్పక పెళ్ళిచూపులయీ సంబంధం మానుకున్నవాళ్ళు, "ఏదేదో విన్నా మను కోండి, అయినా ఫరవాలేదు లెండి, పిల్ల మాకు నచ్చింది, కట్నం ఎంతిచ్చినా ఉంటుందా, పెడు తుందా? వ్యాపారం ఇల్లు కూడా మా అబ్బాయి పేర రాసిస్తే ముహూర్తాలు పెట్టుకుందాం' సర్వం లాగేసుకుని తల్లిదండ్రుల్ని అరణ్యాల్లోకి పొమ్మనే వ్యాపారస్తులు—పీళ్ళే ఎదురయ్యారు. నో కళంకితను మెచ్చపడ్డ ఆడపిల్లను ఆదరించ గలిగే సహృదయులు కన్పించక, వెతికి వెతికి విసిగి వేసారి, కూతుర్ని "నీ ఖర్మంతే ఇలాగే ఇంటపడి చావు" అని కొట్టి, తిట్టి, చీదరించుకుని, తనకు అలాంటి తలవంపులు తెచ్చే బిడ్డ కలిగిందన్న బాధతో మరింత తాగి పడుకునే వాడు సైలజ తండ్రి.

"ఎంతందం ఉండేం లాభం. రాత సరిలేనప్పుడు" అని వాపోయింది సైలజ తల్లి.

సైలజ కన్పిస్తే చెవులు కొరుక్కుంటారు వీధి పొడుగునా. దారంట 'సుబ్బారావ్', 'రామారావ్' అని మారుపేర్లతో పిలిచి 'సాగరం వెళదాం రారాదూ!' అంటారు కుర్రకారు.

ఏడాది క్రిందట తల్లిదండ్రులతో దెబ్బలాడి వేరే ఒక్కతే ఇల్లు తీసుకుని ఉంటోంది సైలజ.

రాత్రి ఎనిమిది దాటింది. బాస్ బంగ్లా ముందు రిక్షా దిగింది సైలజ. 'జాబ్ పర్మినెంట్ అవ్వాలి. ప్రమోషన్ కూడా వచ్చిందంటే ఎనిమిదొందలు దాకా జీతం రావచ్చు. ఫ్యూచర్ బ్రహ్మాండంగా మారొచ్చు. నెలకో నాలుగొందలు బాంక్ ఎకౌంట్‌లో దాచుకోవచ్చు. నెలకు నాలుగొందలు చొప్పున ఏడాదికి నాలుగువేల ఎనిమిది వందలు. రెండేళ్ళకి తొమ్మిదివేల ఆరువందలు. అయిదేళ్ళకి ...' లెక్క వేసుకున్నది. కన్నీళ్ళు కలలు కంటున్నది. ★